# జగన్మాతా కాపాడమ్మా..


రణస్థలం: జె.ఆర్.పురంలో దుర్గాదేవి అవతారంలో అమ్మవారు


ఎచ్చెర్ల క్యాంపస్: కేకేపేటలో ప్రత్యేక పూజల్లో భక్తులు


శ్రీకాకుళం కల్చరల్: కామేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ధర్మముళ్ల ప్రభాకర శర్మ


శ్రీకాకుళం కల్చరల్: సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు


జి.సిగడాం: ఎస్.పి.ఆర్.పురంలో దీపోత్సవం


శ్రీకాకుళం కల్చరల్: దుర్గా మహాలక్ష్మికి ప్రత్యేక అలంకరణ


శ్రీకాకుళం కల్చరల్: ప్రత్యే అలంకరణలో సంతోషిమాత


ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం దుర్గాలయంలో భవానీ భక్తుల ప్రత్యేక పూజలు


శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలో చండీహోమం


గార: నగరాలపేటలో లలితా సహస్ర నామ పారాయణం చేపడుతున్న దృశ్యం


ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేటలోని దేవీ ఆశ్రమం లో పూజలు చేస్తున్న పీఠాధిపతి బాలభాస్కరశర్మ


శ్రీకాకుళం కల్చరల్: దుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు


ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం దుర్గామహేశ్వరి ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించిన దృశ్యం


గార: సతివాడలో దుర్గాదేవికి లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న దృశ్యం


శ్రీకాకుళం కల్చరల్: ఉమాదేవికి దుర్గామాతగా నిమ్మకాయలతో అలంకరణ


శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలో సామూహిక కుంకుమ పూజలు


గార: రెడ్డిపేటలో కుంకుమార్చనలు నిర్వహిస్తున్న మహిళలు


శ్రీకాకుళం కల్చరల్: కామాక్షిదేవికి చండీహోమం

దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. ఆదివారం దుర్గాదేవి మహా కనకదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కొన్నిచోట్ల శాకాంబరీదేవిగా అలంకరించారు. భక్తులు మండపాలు, ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

## క్లుప్తంగా

### భూహక్కు పథకంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జి.సిగడాం:జగనన్న శాశ్వత భూ హక్కు రక్షణ పథకంపై పెంట గ్రామంలోని రైతులకు అధికారులు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ గ్రామంలో ఇప్పటికే డ్రోన్ కెమెరా ద్వారా మీ భూమి.. మా హామీ పథకంలో భాగంగా సర్వే చేపట్టారు. పంచాయతీలో ఉన్న భూ సమస్యలను పరిష్కారం చేసేవిధంగా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పున్నాన సోనియా, పంచాయతీ కార్యదర్శి పొట్నూరు సురేష్‌కుమార్, వీఆర్వో వేణుగోపాలరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పున్నాన అక్కలనాయుడు, బత్తుల చంద్రశేఖర్, రౌతు చైతన్య, తరణి వాసు, సాకేటి ప్రసాదరావు, వావిలిపల్లి మనోజ్‌కుమార్, వలంటీర్లు పాల్గొన్నారు.

### ధర్మవరంలో పారిశుధ్య పనులు

ఎచ్చెర్ల: ధర్మవరం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. సచివాలయం కార్యదర్శి ఎం.నారాయణమ్మ పర్యవేక్షణలో వీధుల్లో చెత్తాచెదారాలను, కాలువల్లో పూడికను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

### రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ఎచ్చెర్ల క్యాంపస్: రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు వాహనదారులకు కుశాలపురం బైపాస్ కూడలి వద్ద ఆదివారం అవగాహన కల్పించారు. అతివేగంగా వాహనాలు నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, హెల్మెట్ తప్పని సరిగా వినియోగించాలని, రాంగ్ రూట్ డ్రైవ్ వద్దని సూచించారు.

### సత్సంగం


సత్సంగం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలో విశాఖ ఏ కాలనీలోని ఉమా శ్రీనివాస్ నిలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో సత్సంగం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చౌదరి శ్రీనివాస్, సింహాద్రి శ్రీనివాస్, రేణుక బృందం భజన గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు, డీడీసీ సభ్యుడు బి.వి.రవిశంకర్ పాల్గొన్నారు.

### వప్పంగిలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండల పరిధి వప్పంగి గ్రామంలోని అసిరితల్లి అమ్మవారి ఆలయం వద్ద భవానీ భక్తులు, గ్రామస్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సుమారు 5 వేలు మందికి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భవానీ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 28 నుంచి వాల్మీకి జయంతి ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ఉపనిషన్మందిరం ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి వాల్మీక జయంతి ఉత్సవాలు జరుగుతాయని, ఈ సందర్భంగా శ్రీమద్రామాయణ ధర్మసంచార ప్రవచనాలు నిర్వహించనున్నట్లు మందిరం అధ్యక్ష, ఉపాధ్యక్షులు గుమ్మా గణేష్, సనపల నారాయణమూర్తిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 28న శ్రీరామ-సీతమ్మ ధర్మసంవాదం, 29న సీతమ్మ-హనుమ ధర్మసంవాదం, 30న శ్రీరామ-భరత, 31న రావణ-మరీచ, నవంబర్ 01న శ్రీరామ-సుగ్రీవ, 2న సీతమ్మ-అనసూయ, 3న సీతమ్మ-రావణ, 4న రావణ-విభీషణ, 5న శ్రీరామ-జాబాలిల ధర్మసంవాదములపై ప్రవచనాలు జరుగుతాయని, సాహిత్యాభిమానులంతా పాల్గొనాలని కోరారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు.

### పోటీతత్వం అలవర్చుకోవాలి

వజ్రపుకొత్తూరు రూరల్: విద్యార్థి దశలోనే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎస్‌ఐ మధుసూదన్‌రావు అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బైపల్లిలో నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో పలాస మండలం బొడ్డపాడు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా, లోహరబందా విద్యార్థులు ద్వితీయ, కాశీబుగ్గ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ఎస్‌ఐ మధుసూదన్‌రావు, ఎంపీటీసీ మద్దు పరమేశ్వరి, నాయకుడు డొంక విద్యాసాగర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పూజా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహమూర్తుల ప్రతిష్టాపన


అభయాంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు


దక్షిణామూర్తిని దర్శించుకుంటున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గోల్కొండరేవు రోడ్డులో ఉన్న ఉమాజీవేశ్వరస్వామి దేవాలయం(బోడెమ్మకోవెల)లో రంగాభట్ల శ్రీనివాస శర్మ, ముక్కవిల్లి సూర్యప్రకాశ శర్మ, మందెన్న లక్ష్మీనారాయణ శర్మల ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, దక్షిణామూర్తి స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు గంధం వెంకటరావు, ఉమామహేశ్వరరావుల పర్యవేక్షణలో విగ్రహాలు ప్రతిష్టించారు. అనంతరం భక్తులు స్వాములను ముందుగా దర్పణంలో దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.వెంకటరావు, టి.చంద్రశేఖర్, టీఈ రవీంద్ర, సీహెచ్ గాంధీ, బి.లక్ష్మణరావు, బి.రవిరెడ్డి, రాయి చంద్రశేఖర్, వై.ప్రసాద్, బి.కృష్ణ, జి.కొర్లయ్యలు ఉన్నారు.

## తిరుమలలో శ్రీకాకుళం కళాకారుల ప్రదర్శనలు


శ్రీవారి ఊరేగింపులో మెహెర్ ప్రభాకర్ బృందం ప్రదర్శన


మహతి ఆడిటోరియంలో ప్రదర్శన

శ్రీకాకుళం కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానముల తిరుపతి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళానికి చెందిన మెహర్ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకుడు డి.మెహెర్ ప్రభాకర్, వారి శిష్య బృందం ప్రదర్శనలు ఇచ్చి మన్ననలు పొందారు. శిష్యులు సంధ్య శ్రీప్రతీక, సంహిత, బెహరా ప్రీతి, అనురాధ, వాసంతిలు ఈనెల 21న శ్రీవారి సూర్యప్రభ వాహన సేవలో భరతనాట్య ప్రదర్శన ఇచ్చారని నృత్య దర్శకులు మెహెర్ ప్రభాకర్ తెలిపారు. అలాగే తిరుపతి మహతి ఆడిటోరియంలో ప్రదర్శనలు చేసినట్లు తెలియజేశారు.

## భక్తులకు ఎముకల సాంద్రత పరీక్షలు


మహిళకు సూచనలు చేస్తున్న వైద్యులు

అరసవల్లి: స్థానిక సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో దర్శనానికి వచ్చిన భక్తులకు ఆదివారం ఒక కంపెనీ వారిచే ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. వైద్యులు పొన్నాన రమణమూర్తి, డాక్టర్ తాలాభక్తుల బ్రహ్మంవారి పర్యవేక్షణలో సుమారు 200 మంది భక్తులకు ఈ పరీక్షలను నిర్వహించారు. సయేటిక, కీళ్ల నొప్పులు, మడమ నొప్పులు, వెన్ను నొప్పులతో బాధపడుతున్న వారికి తగు సూచనలు, సలహాలతోపాటు ఆహార నియమాలను వివరించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రామ్, రమేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు


క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం లక్ష్మీపురం జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు కాగా, యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సోంపేట మండలం కొజ్జిరియా గ్రామానికి చెందిన యువకుడు, ఆమె పెద్దమ్మలు నందిగాం వెళ్తుండగా వెస్ట్ బెంగాల్ నుంచి వచ్చినటువంటి కారు వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. సంఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.